www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,70306545

సంపుటి - 2 సంచిక -136 శనివారం 27 జూలై 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-
Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ధరణి సమస్యల పరిష్కారానికి

# సమగ్ర చట్టం

: సిఎం రేవంత్
ప్రజల నుంచి సలహాలు, సూచనల స్వీకరణ
విస్తృత సంప్రదింపులు, అఖిలపక్ష భేటీ తర్వాతే నూతన చట్టం
సమస్యల అధ్యయనానికి పైలట్ ప్రాజెక్టుగా ఓ మండలం ఎంపిక
అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్



హైదరాబాద్: జూలై 27,ప్రజావినికిడి:
ధరణితో తలెత్తుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. భూ సమస్యలు నానాటికీ ఎక్కువవుతుండడంతో సమ్రగ చట్టం రూపొందించాల్సి ఉందన్నారు. రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన శుక్రవార సాయంత్రం ధరణి సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఒకప్పుడు గ్రామ స్థాయిలోనే అందుబాటులో ఉండే రికార్డులు చట్టాల మార్పుతో క్రమంగా మండల కేంద్రానికి, తర్వాత జిల్లా కేంద్రానికి, రాష్ట్ర స్థాయికి వెళ్లిపోయాయన్నారు. గతంలో భూ సమస్యల పరిష్కారానికి అప్పీలు చేసుకునే అవకాశం ఉండేదని ఆయన గుర్తు చేశారు. ధరణితో గ్రామ, మండల స్థాయిలో ఏ సమస్యకు పరిష్కారం లేకుండా పోయిందని, సమస్త అధికారులు జిల్లా కలెక్టర్లకు అప్పజెప్పారన్నారు. అక్కడ కూడా సమస్య పరిష్కారం కావడం లేదని, కలెక్టర్లు తీసుకునే ఏ నిర్ణయాన్ని ప్రశ్నించే అవకాశం లేకుండా ధరణిని రూపొందించారన్నారు. ఈ నేపథ్యంలో భూ సమస్యల పరిష్కారానికి విస్తృతస్థాయి సంప్రదింపులు చేపట్టాలని, ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే అఖిలపక్ష భేటీ ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలతో సమగ్ర చట్టం తీసుకురావాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూదాన్, పోరంబోకు, బంచరాయి, ఇనాం, కాందిశీకుల భూముల సమస్యలున్న ఓ మండలాన్ని ఎంపిక చేసుకొని, అక్కడ ఎదురవుతున్న సమస్యలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక రూపొందిస్తే ఆ సమస్యలపై పూర్తి స్పష్టత ఏర్పడుతుందన్నారు. అవసరమైతే వీటిపై శాసనసభలో చర్చ చేసి తుది నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం..


2లో.

లేదంటే 50 వేల మంది రైతులతో వచ్చి పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తాం..
'చలో మేడిగడ్డ'లో మాజీ మంత్రి కేటీఆర్ హెచ్చరిక

## మోడీ అధ్యక్షతన నేడు నీతి ఆయోగ్ సమావేశం



న్యూఢిల్లీ: జూలై 27,ప్రజావినికిడి:
ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన శనివారం(జులై 27) నీతి ఆయోగ్ 9వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం జరగనున్నది. భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన వికసిత్ భారత్ఏ2047 పత్రాన్ని ఈ సమావేశంలో చర్చించనున్నట్లు సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు శుక్రవారం వెల్లడించారు. నీతి ఆయోగ్‌లో అత్యున్నత భాగమైన గవర్నింగ్ కౌన్సిల్‌లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్ర మంత్రులు ఉన్నారు. నీతి ఆయోగ్‌కు ప్రధాని నరేంద్ర మోడీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.
2047 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు అవుతుందని, అప్పటికి భారత్ ఆర్థికాభివృద్ధి 30 ట్రిలియన్ డాలర్లకు చేరుకునేందుకు విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం రూపొందించిందని ఆ అధికారి తెలిపారు. 10 రంగాలలో అభివృద్ధి కోసం ఒక ఉమ్మడి విజన్‌ను వికసిత్ భారత్ఏ2047 పేరిట రూపొందించే బాధ్యతను నీతి ఆయోగ్‌కు ప్రభుత్వం 2023లో అప్పగించిందని ఆయన తెలిపారు. ఆర్థిక ప్రగతి, సామాజిక ప్రగతి, పర్యావరణ సుస్థిరత, సుపరిపాలన తదితర అంశాలను ఈ డాక్యుమెంట్‌లో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు. ఇదిలా ఉండగా..కేంద్ర బెడ్జట్‌లో తమ రాష్ట్రాల పట్ల వివక్ష చూపారని రాఓపిస్తూ నీతి ఆయోగ్ సమావేశాన్ని బహిష్కరిస్తున్నామని కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖూ, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు.

## స్థానిక ఎన్నికలపై

# సిఎం కసరత్తు


2లో.

త్వరగా పూర్తి చేసేలా కార్యాచరణ స్థానిక ఎన్నికలపై అధికారులతో సమీక్ష
త్వరలోనే వివరాలు వెల్లడిరచనున్న ప్రభుత్వం

## కేసీఆర్, రేవంత్‌ల ఆలోచనా విధానం ఒకటే

భాజపా ఎంపీ రఘునందన్‌రావు విమర్శ


2లో.

## బడ్జెట్‌లో విద్య వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం..

తెలంగాణ ఫైర్ సర్వీసెస్ ఫైర్ మెన్ అవుట్ పరేడ్ పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్..
రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..





ప్రజావినికిడి,(రాజేంద్రనగర్): జూలై 26,
రాజేంద్రనగర్ నియోజకవర్గం వట్టినాగులాపల్లిలో తెలంగాణ ఫైర్ సర్వీసెస్ అండ్ సివిల్ డిఫెన్స్ ట్రైనింగ్ ఇన్ స్టిట్యూట్ లో ఫైర్ మెన్ పాసింగ్ అవుట్ పరేడ్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఫైర్‌మెన్ అభ్యర్థులు నాలుగు నెలల శిక్షణ పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్ ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. యువత ఆకాంక్షలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కొలువుల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగిందన్నారు. బడ్జెట్‌లో విద్య,వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీనే వేతనాలు ఇస్తున్నట్లు రేవంత్‌రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో ఉద్యోగాల కోసం యువత ఎదురు చూసిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 31 వేల మందికి నియామక పత్రాలిచ్చాం అని మరో 90 రోజుల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. రేవంత్ రెడ్డి ఏ విపత్తు జరిగినా ముందుండేది ఫైర్ సిబ్బందేనన్నారు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## రూ.వేల కోట్లు దోచేసి.. మాపై నిందలా!

కాళేశ్వరంపై కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలిమేడిగడ్డలో నీటిని నిలిపితే భద్రాచలం సహా దిగువ ప్రాంతాలకు ముప్పు
ఎల్లంపల్లి నుంచి మధ్య మానేరుకు త్వరలో ఎత్తిపోత: మంత్రి ఉత్తమ్


2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం..

## లేదంటే 50 వేల మంది రైతులతో వచ్చి పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తాం..
## - బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..

## రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు..
## మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..





ప్రజావినికిడి,(హైదరాబాద్):
వచ్చే నెల 2వ తేదీ లోపు కాళేశ్వరం పరిధిలోని జలాశయాల్లో నీటిని నింపాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించకుంటే 50 వేల మంది రైతులతో వచ్చి తామే పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీడు భూములను నీళ్లు అందిస్తామని స్పష్టం చేశారు.రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దన్నారు. కేవలం రాజకీయ కక్షతో, కేసీఆర్‌ను బద్నాం చేయాలనే పంపులను ఆన్ చేయడం లేదని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లోపు కాళేశ్వరం పంప్‌హౌస్‌లు ఆన్ చేయాలన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి కన్నెపల్లి లక్ష్మీ పంప్ హౌస్‌ను కేటీఆర్ పరిశీలించారు.ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. రాజకీయాల కోసం ప్రజలను రైతులను ఇబ్బంది పెట్టొద్దని తమ నేత కేటీఆర్ స్పష్టం చేసినట్టు నవీన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాళేశ్వరం పర్యటన గురించి కేటీఆర్ చెప్పిన పలు విషయాలను ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మీడియాకు తెలిపారు.

### మీడియాతో కేటీఆర్ ఏమన్నారంటే..?

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ కల్పతరువన్నారు. కేసీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులం ప్రాజెక్టును పరిశీలించామని చెప్పారు.'దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మించారు. తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నది. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. శ్రీరాంసాగర్ సామర్థ్యం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి.
కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుంది. హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చు.15 టీఎంసీలతో కొండ పోచమ్మ సాగర్ కట్టుకున్నం. 50 టీఎంసీలతో మల్లన్న సాగర్ కట్టుకున్నం. లక్ష్మీ పంప్‌హౌస్ నుంచి నీటిని ఎత్తిపోయవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారు.పది లక్షల క్యూసెక్కుల నీరు వృధాగా కిందకు పోతున్నాయి. కాళేశ్వంరం దగ్గర గోదవారి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయి. ఇంత గొప్ప సిస్టమ్ రూపొందించడం మరొకరి వల్ల కాదు.17 పంపులు రెడీగా ఉన్నాయి.రోజుకు 2 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు. రాజకీయ పరమైన నిర్ణయం వల్లే నీటిని ఎత్తిపోయడంలేదు. ప్రభుత్వం తలచుకుంటే 18 లక్షల ఎకరాలకు నీళ్లివ్వొచ్చు. నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బస్వాపూర్, కొండపోచమ్మ, రంగనాయకసాగర్, మల్లన్న సాగర్ రైతులు నీటికోసం ఎదురుచూస్తున్నారు. తుంగతుర్తి,కోదాడ, సూర్యాపేట వరకు రైతులు కాళేశ్వర జలాల కోసం ఎదురుచూస్తున్నరు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం.. నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దాం.
నీటిని లిఫ్ట్ చేస్తే రెండు రోజుల్లో మిడ్ మానేరుకు చేరుకుంటాయి. కొండపోచమ్మ, మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్లు నింపొచ్చు. మిడ్‌మానేరు గత ఐదారేండ్లు నిండుగా ఉంది. ఇప్పుడు ఎడారిగా మారింది. పంప్‌హౌస్‌లపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలి. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ చిల్లర ప్రయత్నాలు చేస్తున్నది. ప్రజలకు ఈ విషయాలన్నీ అర్థమైపోయినయి. రైతుల పక్షాన అసెంబ్లీలో చర్చకు డిమాండ్ చేస్తం. కాళేశ్వరంలో పరిధిలో రిజర్వాయర్లలో నీటిని నింపడానికి ప్రభుత్వానికి ఆగస్టు 2 వరకు గడువిస్తున్నాం. సర్కార్ స్పందించకపోతే 50 వేల రైతులతో తామే పంపులు ఆన్ చేస్తం. తెలంగాణ బీడు భూములకు నీళ్లు అందిస్తం. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీలో నిలదీస్తం. రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టొద్దు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అని ప్రపంచమంతా గుర్తించింది. ఎందరో మేధావులు కాళేశ్వరం గొప్పతనాన్ని ప్రశంసించారు. చిన్న సమస్య తలెత్తితే ప్రాజెక్టుపై విష ప్రచారం చేస్తున్నారు. మహారాష్ట్రతో ఒప్పందం చేసుకుని అద్భుతమైన ప్రాజెక్టును నిర్మించాం. అన్నారం, సుందిళ్లపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసింది. గ్రౌడింగ్ అనేది నిరంతరం ప్రక్రియ, 2020లోనూ చేశామని ఇంజినీర్లు చెప్పారు. రైతుల మీద కాంగ్రెస్ రాజకీయాలు బంద్ చేయాలి. కేసీఆర్ ఇంతగొప్ప ప్రాజెక్టును నిర్మిస్తే వాడుకునే తెలివి కాంగ్రెస్‌కు లేదు. అని కేటీఆర్ విమర్శించారు. అందుకే కన్నెపల్లిలో నీటి లభ్యత ఎక్కువ అని కేసీఆర్ గుర్తించారని, అందుకే అక్కడ పంప్ హౌస్ కట్టారని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. సమైక్య పాలకులు ప్రాణహిత కలిసిన తర్వాత గోదావరిపై ఎక్కడా ప్రాజెక్టు కట్టలేదని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీలో చిన్న లోపం.. ప్రపంచంలో ఎక్కడైనా జరుగుతాయన్నారు. ఆ చిన్న లోపాన్ని అడ్డంపెట్టుకుని కాంగ్రెస్,బీజేపీ తప్పుడు ప్రచారం చేశాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రెండున్నర వేల క్యూసెక్కుల నీళ్లు వస్తే ఒక మోటర్ ఆన్ చేయొచ్చని తెలిపారు. నీటిని ఎత్తిపోస్తే చివరి సూర్యాపేట, డోర్నకల్ వరకు నీళ్లు అందించవచ్చని చెప్పారు. కేసీఆర్‌ను బద్నాం చేసి బతకాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్,బీజేపీ కలిసి రైతుల నోట్లో మట్టి కొట్టారని విమర్శించారు. ఉద్దేశపూర్వకంగానే నీటి ఎత్తిపోతను ఆపారని ఆరోపించారు. ఎల్ఎండీ,మిడ్ మానేరులో టీఎంసీలకు పైగా నీళ్లుండేవని, ఇప్పుడు అసలు నీటి జాడే లేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కాళేశ్వరం నుంచి ప్రభుత్వం వెంటనే నీటిని ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు.



# రూ.వేల కోట్లు దోచేసి.. మాపై నిందలా!



హైదరాబాద్: జూలై 27,ప్రజావినికిడి:
'కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో రూ.వేలకోట్ల ప్రజాధనం దోపిడీ చేశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడే గత అక్టోబరు 21న మేడిగడ్డ కుంగింది. నాడే జాతీయ ఆనకట్టల భద్రతా పర్యవేక్షక సంస్థ(ఎన్డీఎస్ఏ) సిఫార్సుల మేరకు గేట్లు ఎత్తి నీటిని వదిలేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవే సిఫార్సులను అమలు చేస్తున్నాం' అని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.కేటీఆర్ మేడిగడ్డ వద్దకు వెళ్లి మా ప్రభుత్వంపై నిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారని ఆక్షేపించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో కాళేశ్వరం ఎత్తిపోతల ఘోర తప్పిదమని.. ఏ సీఎం కూడా ఇలా చేసి ఉండరంటూ దుయ్యబట్టారు. కాళేశ్వరంపై న్యాయ కమిషన్ విచారణ చేస్తోందని తప్పుచేసిన వారిపై చర్యలు తప్పవని మంత్రి ఉద్ఘాటించారు. ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరంపై పూర్తిస్థాయి అధ్యయనం చేసి ప్రాజెక్టును తమ ప్రభుత్వం పూర్తి చేస్తుందని చెప్పారు. త్వరలో ఎల్లంపల్లి నుంచి మధ్యమానేరుకు నీటిని ఎత్తిపోస్తామని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జలసౌధలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం, నీటిపారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి మంత్రి కాళేశ్వరం ప్రాజెక్టు, ఎన్డీఎస్ఏ నివేదికలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.
'గేట్లు తెరిచి ఉంచాలని ఎన్డీఎస్ఏ లిఖితపూర్వకంగా చెప్పిన తర్వాత కన్నెపల్లి పంపుహౌస్ పంపులు ఆన్ చేసి అన్నారంలోకి ఎత్తిపోయాలంటున్న వారికి ఇంగిత జ్ఞానం ఉందా? 50 వేల మంది రైతులను తీసుకొచ్చి పంపులు ఆన్ చేస్తామని ఎవరిని బెదిరిస్తున్నారు? కేసీఆర్ సీఎంగా, కేటీఆర్ మంత్రిగా ఉన్నప్పుడే మేడిగడ్డ ఏడో బ్లాక్ కుంగింది. ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకు ముందుగా కేసీఆర్, కేటీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఇప్పుడు మేడిగడ్డలో నీటిని నిల్వ చేస్తే అది కొట్టుకుపోతుంది. దిగువన సమ్మక్క, సీతమ్మ సాగర్ బ్యారేజీలు కొట్టుకుపోవాలని, భద్రాచలంతోపాటు 40 గ్రామాలు మునిగిపోయి ప్రాణ, ఆస్తి నష్టం జరగాలనే రాజకీయ దురుద్దేశం వారికి ఉందేమో. మాకు మాత్రం లేదు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టును నాటి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.38,500 కోట్లతో చేపట్టింది. కేసీఆర్ సీఎం అయ్యాక అంబేడ్కర్ పేరు ఇష్టం లేక.. ఎక్కువ ఖర్చు చేస్తే ఎక్కువ కమిషన్ వస్తుందన్న ఆశతో ఆ ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చి కాళేశ్వరం పేరు పెట్టారు. ప్రాజెక్టు అంచనాలు పెంచి రూ.90 వేల కోట్లు ఖర్చు చేశారు. కాగ్ నివేదిక ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తికి ఇప్పుడు రూ.1.47 లక్షల కోట్లు కావాలి. అన్నీ కలిపి నిర్వహణకు ఏటా రూ.25 వేల కోట్లు కావాలి" అని మంత్రి పేర్కొన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. మే, జూన్ మాసాల్లో మేడిగడ్డను కేటీఆర్ సందర్శించి ఉంటే లోపాలు కనిపించేవని, తప్పులు కప్పిపుచ్చుకునేందుకు గోదావరి వరదను చూపుతున్నారన్నారు. 'కేటీఆర్.. విహార యాత్రలు చేసుకుంటే చేసుకోండి కానీ అవాస్తవాలు ప్రచారం చేయొద్దు' అని సూచించారు.

# స్థానిక ఎన్నికలపై సిఎం కసరత్తు

హైదరాబాద్, జూలై 27,ప్రజావినికిడి:
రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు ప్రభుత్వం సన్నద్ధమవుతుంది.
పార్లమెంట్ ఎన్నికలు ముగియడం, బడ్జెట్ సమావేశాలు కూడా ముగింపునకు రానుండడంతో ఒకటి రెండు నెలల్లో ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తుంది. దీనికి తోడు వాతావరణం కూడా ఇప్పుడు కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంది. దీంతో ప్రజల్లో సానుకూలత ఉన్నప్పుడే ఎన్నికల్లో లబ్ది పొందాలన్న ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో వొచ్చే నెలలో అంటే ..మరి కొద్దిరోజుల్లోనే నగారా మోగనుందని తెలుస్తుంది. త్వరలోనే ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసి, ఆగస్టు నెల చివరి వరకు పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది. అయితే ఐదేండ్ల క్రితం ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించినట్లు సమాచారం. శుక్రవారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.
ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్నం దున రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని, ఆగష్టు నెలలో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్కతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి వారం రోజుల క్రితం ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల అమలు, రాబోయే ఎన్నికల్లో వాటి పెంపునకు సంబంధించిన అంశాలను వెల్లడిరచాలని అధికారులకు సీఎం సూచించారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం, రానున్న పంచాయతీ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న తీరును రేవంత్‌కు అధికారులు వివరించారు. ఇప్పటికే కులగణనకు ఆమోదం తెలిపినందున, దాని ఆధారంగా పంచాయతీ ఎన్నికలకు వెళితే ఎలా ఉంటుందని, అందుకు ఎంత సమయం తీసుకుంటారని అధికారులను సీఎం ప్రశ్నించారు.
కర్ణాటకలో 2015లో, బీహార్‌లో 2023లో కుల గణన చేశారని, ఆంధ్రప్రదేశ్‌లో కులగణన చేసినా వివరాలు ఇంకా బయట పెట్టలేదని అధికారులు వివరించారు. 2011లో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన కులగణన ఫార్మాట్ 53 కాలమ్స్‌తో ఉన్నదని, దానికి మరో మూడు కాలమ్స్ జోడిరచి కులగణన చేపడితే కనీసం అయిదున్నర నెలల సమయం పడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన ప్రణాళిక సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో రిజర్వేషన్ల పెంపు అంశంపై సుదీర్ఘ చర్చ సాగింది. మొత్తానికి ఈ పరిణామాల నేపథ్యంలో గత ఎన్నికల్లో కేటాయించిన రిజర్వేషన్ల ప్రకారమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం.

# కేసీఆర్, రేవంత్‌ల ఆలోచనా విధానం ఒకటే

## భాజపా ఎంపీ రఘునందన్‌రావు విమర్శ

దిల్లీ:జూలై జూలై 27,ప్రజావినికిడి:
తెలంగాణలో అధికారంలో కేసీఆర్ ఉన్నా, రేవంత్‌రెడ్డి ఉన్నా ఇద్దరి ఆలోచనా విధానాలు ఒకేలా ఉన్నాయని భాజపా మెదక్ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు.ప్రభుత్వంలోకి వచ్చిన పార్టీల జెండాలు మారాయే తప్ప విధానాలు మారలేదని ఎద్దేవా చేశారు. ఆయన శుక్రవారం ఇక్కడ తెలంగాణ భవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కేసీఆర్ రూ.20 కోట్లు పెట్టి కొంటే తాము భారాస ఎమ్మెల్యేలను రూ.5 కోట్లకే కొంటున్నామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మీడియా చిట్‌చాట్‌లో చెప్పారని, దీన్నిబట్టి అధికారంలో ఉన్నవారు మారినా ఎమ్మెల్యేల కొనుగోలు మాత్రం యథాతథంగా కొనసాగుతోందని స్పష్టమవుతోందన్నారు. కేంద్ర బడ్జెట్‌ను తప్పుపడుతున్న రేవంత్‌రెడ్డి ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి ఇచ్చారా?
అని ప్రశ్నించారు. రేవంత్ సీఎం అయ్యాక రూ.35,500 కోట్ల రుణం తెచ్చారని, ఆ డబ్బు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి పన్నుల వాటా కింద రూ.26,000 కోట్లు, గ్రాంట్ ఇన్‌ఎయిడ్ కింద రూ.21,000 కోట్లు చూపిందని, ఇవి రెండూ కలిపితే దాదాపు రూ.50,000 కోట్లు తెలంగాణకు రానున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ కింద ఆరోగ్య బీమా పరిమితిని రూ.10 లక్షలకు పెంచిందని, దాన్నే రేవంత్‌రెడ్డి ఆరోగ్యశ్రీ కింద ప్రచారం చేసుకుంటున్నారన్నారు.
మైనార్టీ పండుగల కోసం రూ.33 కోట్లు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం హిందువుల పండుగలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు గజ్వేల్‌కి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వస్తే, రేవంత్ సీఎం కాగానే కొడంగల్‌కు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఏర్పడిందని గుర్తుచేశారు. కానీ వికారాబాద్‌కు.. రంగారెడ్డికి అలాంటివేమీ రాలేదన్నారు. ప్రధాని మోదీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని.. అందుకే ఎయిమ్స్, వ్యాగన్ ఫ్యాక్టరీ, రక్షణ భూముల బదలాయింపు, రీజినల్ రింగ్‌రోడ్డు, జాతీయ రహదారి ప్రాజెక్టులు ఇచ్చారని రఘునందన్ గుర్తుచేశారు.

## మెయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా నేతలకు సన్మానం..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ నియోజకవర్గ మెయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా నాయకులను ఘనంగా సన్మానించారు. శుక్రవారం ప్రింట్ మీడియా గౌరవ అధ్యక్షుడు ఖాజపాషా (కేపి),అధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం,కోశాధికారి రాజ శేఖర్ ను కమిటి ప్రచార కార్యదర్శులు రమేశ్ ఆర్కే,నరేందర్ లు ఘనంగా సన్మానించి శుభాభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు శరత్, రాఘవేందర్ గౌడ్ లు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గ్రామ దేవత బొడ్రాయి నాభిశిల పునః ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమం..




ప్రజావినిడికి,(కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి మైసమ్మ నగర్ లో శ్రీ శ్రీ శ్రీ గ్రామ దేవత బొడ్రాయి నాభిశిల పునః ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో మహేందర్,సురేష్ రెడ్డి,పరశు రామ్,పత్తి సతీష్,సాయినాథ్ నేత,నార్లకంటి దుర్గయ్య,నార్లకంటి ప్రతాప్,సాయిలు, నాగదీప్ గౌడ్,మహేష్, శ్రవణ్,శివ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఘటం ఊరేగింపు



ప్రజావినికిడి,(బేగం బజార్):
హైదరాబాద్ బేగం బజార్ భూలక్ష్మి దేవాలయంలో అంగరంగ వైభవంగా ఘటం ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి బాబుగురు మాట్లాడుతూ 72 ఏళ్ల నుండి అమ్మవారి ఘట ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్విరామంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా శనివారం నాడు అమ్మవారి కళ్యాణం, ఆదివారం ఫలహారం బండి రథం ఊరేగింపు, సోమవారం నాడు అమ్మవారి రంగం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## సత్తెమ్మ తల్లిని దర్శించుకున్న కార్పొరేటర్ రావుల శేషగిరి



ప్రజావినికిడి,
(కుత్బుల్లాపూర్):
అమలాపురం సిహెచ్ గున్నెపల్లి సత్తెమ్మ తల్లిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నట్లు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి అభిషేకం అలంకరణ కార్యక్రమంలో రావుల శేషగిరి యువసేన సభ్యులు...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చంద్రగిరి నగర్ పరిధిలో సుంకారి చందు ఆహ్వాన మేరకు శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి అమ్మవారి అభిషేకం మరియు అలంకరణలో పాల్గొన్న రావుల శేషగిరి యువసేన సభ్యులు భరత్ ఆలయ కమిటీ సభ్యులు.


## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ చేసిన

### మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్..



ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):జులై 26, రాజేంద్రనగర్ నియోజకవర్గంమణికొండ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ నిక్నాంపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల అన్ని తరగతుల విద్యార్థులకుముఖ్య అతిథిగా విచ్చేసి మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్పుస్తకాలను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్, కౌన్సిలర్ పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరేష్, ముత్యాలు, కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్ కుమార్,శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అహమద్ షా ఖాన్, విచ్చేసి విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు.ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ గురువుల సమక్షంలో విద్యార్థులు మంచిగా చదువుకొని మంచి భవిష్యత్తు కోసం బాటలు వేసుకోవాలని ఇక ముందు కూడా తనకు తోచిన సహాయాన్ని విద్యార్థులకు అందిస్తానని తెలియజేశారు.

## మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాల సమర్పణ..



ప్రజావినికిడి,(అంబర్ పేట్):
అంబర్పేట నియోజకవర్గం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం అంబర్పేట మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.సంఘం అధ్యక్షుడు వర్కాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి చిలక శివకుమార్, కోశాధికారి భీమనపల్లి అశోక్ నేతృత్వంలో సంఘం గౌరవ అధ్యక్షుడు ఎనుగంటి నరేందర్,ప్రధాన సలహాదారులు డా: మార్త రమేష్, నక్క రమేష్,ఉపాధ్యక్షులు ఎ.అంజయ్య,కుందెన సత్యనారాయణ, గంగిశెట్టి సత్తయ్య, సభ్యులు ఆవుల రాములు,వనం రమణ.డివిజన్ అధ్యక్షులు పెద్దబొమ్మ. దామోదర్,కడిగె శ్రీనివాస్,నాయకులు ఎంజాల విజయ్ కుమార్,బింగి రమేష్, ఎనుగంటి దిలీప్కుమార్,మహిళా నాయకురాళ్లు చిలక కల్పన,నీరజ తదితరులతో పాటు పద్మశాలి కులస్తులు బ్యాండు మేళాలతో పెద్ద సంఖ్యలో ర్యాలీగా వెళ్లి అమ్మవారికి పట్టు చీర,పూలు,పండ్లు, గాజులు సమర్పించారు. ఒడిబియ్యం పోశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ,ఆషాడ మాసంలో జరిగే బోనాల జాతరను పురస్కరించుకొని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగిందని చెప్పారు. అందరిని చల్లాగా చూడాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్ గౌడ్,ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లిఖార్జున్ గౌడ్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్,కార్యదర్శి చెంగలి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రిజిస్టర్ వల్లి సుబ్బలక్ష్మికి స్వాగతం పలికిన టీఎన్జీవోస్



ప్రజావినికిడి, (నాంపల్లి):
టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షులు.మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం.హుసేని (ముజీబ్) వల్లభ నగర్ సబ్ రిజిస్టర్ ఆఫీస్ నుంచి రిజిస్ట్రేషన్ ఆఫీస్ హైదరాబాద్ జిల్లాకి బదిలీ అయిన సందర్భంగా హైదరాబాద్ జిల్లా రిజిస్టర్ వల్లి సుబ్బలక్ష్మికి పూల బొకేతో స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా సభ్యులు కేఆర్ రాజ్ కుమార్,కుర్రాడి శ్రీనివాస్,మొహమ్మద్, అబ్దుల్,ముజీబ్ పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుని సాధారణ బదిలీ ప్రక్రియ సందర్భంగా బదిలీ అయిన ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా ఆధ్వర్యంలో తెలుగు తల్లి ఫ్లైఓవర్ అంబేద్కర్ చౌరస్తా లో ధర్నా...

### రాష్ట్ర బడ్జెట్ లో మహిళలకు మొండిచేయి ఇచ్చిన మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం చేసిన బీజేపీ రాష్ట్ర మహిళామోర్చ...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా:శిల్పా రెడ్డి మాట్లాడుతూ,బడ్జెట్ లో మహిళా లోకం పై చిన్న చూపు..ఇచ్చిన గ్యారంటీలు గాలికి వదిలి మహిళలకు అన్యాయం చేసారు.మహిళలకు 4 వేల పెన్షన్ ఎప్పటినుండి ఇస్తారో చెప్పలేదు...ప్రస్తావనకు రాని ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు. విద్యార్థినులకు ఇస్తానన్న స్కూటీ ల ఊసే లేదు...అడ్రస్ లేని విద్యార్థినులకు 5 లక్షల భరోసా కార్డు ఎన్నికల ముందు 6 గ్యారంటీల పేరుతో మహిళలకు హామీలు ఇచ్చిన సోనియా,ప్రియాంక గాంధీ లు సమాధానం చెప్పుతారా లేక ప్రభుత్వంలో ఉన్న మహిళా మంత్రులు సమాధానం చెప్పుతారా అని బీజేపీ మహిళమోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డా:శిల్పా రెడ్డి కాంగ్రేస్ ప్రభుత్వాన్ని దుయ్యాపట్టారు. బడ్జెట్ లో తెలంగాణ మహిళలకు తీరని అన్యాయం చేసారని మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని పక్షంలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది.ఈ కార్యక్రమాన్ని అనుసరించి మహిళ మోర్చా ఆధ్వర్యంలో తెలుగుతల్లి ఫ్లైఓవర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ మహిళా మోర్చలు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి అమ్మవారి బోనాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆహ్వానించిన అధికారులు..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయ ధర్మకర్తలు దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం రోజు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి బోనాల ఉత్సవానికి ఆహ్వానించారు.బోనాల ఉత్సవ ఏర్పాట్లపై ఆరాతీసిన మంత్రి..భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భాగ్యలక్ష్మి అమ్మవారి బోనాలకు హైదరాబాద్ వ్యాప్తంగా భక్తులు హాజరవుతారని.. ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆదేశించారు.ఈ నెల 28వ తేదీన భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బోనాల కార్యక్రమంలో మంత్రికోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ బాలాజీతో పాటు..ఆలయ ట్రస్టీ కుమారి శశికళ,సూర్యప్రకాశ్, జానకి శరణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమావారి జన్మదిన,శాఖంబరి అలంకరణ కార్యక్రమం..





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి జగద్గిరిగుట్ట లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జన్మదిన అలాగే శాఖంబరి అలంకరణ కార్యక్రమం సందర్బంగా దేవస్థాన కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆలయానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమం లో మహేందర్,కైలాసం గుప్త,రేగూరి ప్రవీణ్ గుప్త,ఉప్పల రమేష్ గుప్త,నేతి శంకర్ గుప్త,లక్ష్మణ్ రావు గుప్త,సురేష్ గుప్త, వీరేందర్ గుప్త,స్వామి గుప్త,సత్యనారాయణ గుప్త,నరసయ్య గుప్త,కృష్ణ మూర్తి గుప్త,నర్సింహా గుప్త,ఉపేందర్ గుప్త,నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్,సాయిలు, నాగదీప్ గౌడ్,మహేష్, శ్రవణ్,శివ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ శివకుమార్ ను ఘనంగా సన్మానించిన కోల రవీందర్ ముదిరాజ్...



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి సూరారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పనిచేసే శివకుమార్ కు ఘనంగా సత్కారం జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న శివకుమార్ సూరారం చౌరస్తాలో ఎటువంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ ను కంట్రోల్ చేస్తూ సిగ్నల్స్ ఉన్నా లేకున్నా ఎండలో వానలో తన ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ ఒక సంవత్సరం కాంట్రాక్టు ఉద్యోగం పూర్తి చేసుకొని వెళ్లిపోతున్న సందర్భంగా డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ వారు అతని ఘనంగా సన్మానం చేసి ఇటువంటి ఉద్యోగులను ప్రోత్సహించినట్లయితే భవిష్యత్తులో పోలీస్ డిపార్ట్మెంట్కు ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని పర్యావరణ ప్రేమికుడు సామాజిక కార్యకర్త కోల రవీందర్ ముదిరాజు అన్నారు.

## బోనాల పండుగ వేడుకలకు రావలసిందిగా రంగరాయ ప్రసాద్ ని ఆహ్వానించిన దేవాలయాల కమిటీ సభ్యులు





ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
నిజాంపేట మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ దేవాలయాల కమిటీ సభ్యులు ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ని కలసి ఆదివారం జరిగే బోనాలు పండగకు ముఖ్య అతిగా హాజరు కావలసినదిగా ఆహ్వానించడం జరిగింది.

## చౌదరిగూడ బోనాల ఉత్సవాలను విజయం వంతం చేయాలి...



**మాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్..**
**మాజీ వార్డు సభ్యుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్..**



ప్రజావినికిడి,(శంషాబాద్): శంషాబాద్ మండలం చౌదరిగూడ గ్రామం ఆషాడ మాసంలో జరిగే బోనాలను విజయవంతం చేయాలనిమాజీ సర్పంచ్ కటికల రాజ్ కుమార్,మాజీ వార్డు సభ్యుడు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ నెల 29 న సోమవారం నాడు పోచమ్మ తల్లి బోనాలు,30 న మంగళవారం నాడు ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు గ్రామస్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# దేశ రక్షణ కోసం పోరాడే సైనికుల త్యాగాలు ఎంతో గొప్పవి

## సైనికుల పోరాట పటిమ ఎంతో గొప్పది

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..






ప్రజావినికిడి,(షాద్ నగర్)దేశ రక్షణ కోసం పోరాడే సైనికుల త్యాగాలు ఎంతో గొప్పవి,సైనికుల పోరాట పటిమ ఎంతో గొప్పది.. సైనికుల సేవలకి మనం వారికి ఏమి ఇచ్చిన తక్కువే.. షాద్ నగర్ పట్టణంలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా షాద్ నగర్ మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాజీ సైనికుడు బిజెపి పట్టణ అధ్యక్షుడు కొర మొని హరి భూషణ్ పటేల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మాతృభూమి పై ప్రతి ఒక్కరికి మమకారం ఉండాలి,దేశ రక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని అన్నారు.దేశ రక్షణ కోసం సైనికుల త్యాగాలు ఎంతో గొప్పవని కొనియాడారు.

# ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ని కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..



ప్రజావినికిడి (షాద్ నగర్) : ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వారి నివాసంలో బీజేపీ మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు సుధాకర్ రావు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో వివిధ నూతన రైళ్ల గురించి అలాగే షాద్ నగర్ కు నూతనంగా ఎంఎంటిఎస్ రైలు ప్రారంభించాలని వారితో చర్చించారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారని శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.

# మూగ జీవాలకు రక్షణ కరువు..

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు



ప్రజావినికిడి,(షాద్ నగర్): నగరంలో మూగజీవాలు ఎక్కడపడితే అక్కడ కనిపిస్తున్నాయి.వాటి కనీసం ఆహారం సేద తీర్చుకోవడానికి స్థలం లేక ప్రమాదాలకు గురవుతున్నాయి.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో రహదారులు ప్రధాన చౌరస్తా లో పశువులు యాదేచ్ఛగా సంచారిస్తున్నాయి.ఆవులు ఎద్దులు అడ్డుగా రావడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.అయిన మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.మార్కెట్ పరిసరాల్లో ఆవులు ఎద్దులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి.ఆకలికి తట్టుకోలేక కూరగాయలు విక్రయించే వారి వద్ద నిలబడి ప్రయాణికులకు తీవ్ర ఆటంకం కలిగడంతో కొన్ని సందర్భాల్లో వాహనదారులు మూగజీవాల కారణంగా ప్రమాదాల భారిన పడక తప్పదు.పట్టణంలో రాత్రి సమయాల్లో మూగజీవులు ఆవులు ఎద్దుల రోడ్లపై పడుకుని సేద తీర్చుకుంటాయి.ఈ క్రమంలో ఎండ వాన చలి వాహనదారుల కారణంగా కొన్ని ప్రాణాలు కోల్పోతుంటాయి. అలాగే కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మూగజీవాలను వివిధ ప్రాంతాలకు గట్టు చప్పుడు కాకుండా తరలించి సంఘటనలు ఎన్నో ఉన్నాయి. హిందువుల ఆరాధ్య దైవంగా భావించే ఆవులు ఆకలితో అలమటించి ప్రమాదాలకు గురైతుంటాయి.ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లపై సంచరిస్తున్న పశువులకు రక్షణ కల్పించాలని రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నిరుపేదలకి మెరుగైన వైద్య సేవలు అందిస్తాం.

## . - రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి..

ప్రజావినికిడి,(నల్గొండ):
నల్గొండ నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవనాన్ని ఆగస్టు చివరినాటికి పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు.
శుక్రవారం ఆయన జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్-ఎల్ బి సి కాలనీ వద్ద నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు.
అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ, ఆగస్టు చివరి నాటికి పనులను పూర్తి చేసి ప్రభుత్వ వైద్య కళాశాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు,ప్రొఫెసర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని గత ఆరు నెలల నుండి వైద్య కళాశాల పనులను వేగవంతం చేశామని చెప్పారు.ఉస్మానియా, గాంధీ,కాకతీయ తర్వాత ఎక్కువ మంది రోగులు వస్తున్నది నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికే నని





తెలిపారు.ఈ వైద్య కళాశాల పూర్తయితే విద్యార్థులకు ఎంతో వీలుగా ఉంటుందన్నారు. ఇప్పటివరకే 95% పనులు పూర్తయ్యాయని,బాలికల వసతిగృహం సెప్టెంబర్ లో పూర్తవుతుందని, పనులలో నాణ్యత ఉండాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రాష్ట్రంలోనే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను ఉత్తమ వైద్య కళాశాలగా, మోడల్ వైద్య కళాశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. వైద్యం కోసం పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల వైపు చూస్తున్నారని,ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి అప్పులపాలవుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్యశ్రీ సైతం అమలు చేస్తామని, అన్ని వసతులు కల్పిస్తామని, ముఖ్యంగా సిబ్బందికి ట్రాన్స్పోర్ట్ కోసం రెండు ఏసీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తాగునీరు,సివిల్ పనులు,విద్యుత్తు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు.నర్సింగ్ కళాశాలకు 20 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, నర్సింగ్ కళాశాలను సైతం ఇదే క్యాంపస్ లో నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

# బోనాల ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి...

ప్రజావినికిడి,(రాజేంద్రనగర్):జూలై 26,
రాజేంద్ర నగర్ నియోజక వర్గ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ మరియు పద్మశాలిపురం బోనాల పండుగ సందర్భంగా దేవాలయ పరిసర ప్రాంతాలలో బోనాల పండుగ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు కల్పన కోసం రాజేంద్ర నగర్ నియోజక వర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జిహెచ్ఎంసి, హెచ్ఎండబ్ల్యూఎస్, ఎస్బి అధికారులతో, బస్తీ వాసులతో కలసి పనులను పర్యవేక్షించడం జరిగింది.అదే విధంగా మధు బన్ కాలనీ లోని పద్మశాలి పురం,రోడ్డు ప్యాచ్ వర్క్స్ అలాగే వర్ష కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కాలినడకన దేవాలయానికి వచ్చే భక్తులకు,ప్రజలకు, ఇబ్బంది కలగకుండా ఉండాలని అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ మాట్లాడుతూ,బోనాల పండుగ ఉత్సవాలు దృష్ట్యా



అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా పనులను నాణ్యత లోపాలు లేకుండా సకలం లో నిర్ణీత సమయం లో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది. శానిటేషన్,స్ట్రీట్ లైట్స్ మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించడం జరిగింది. బోనాల పండుగ దృష్ట్యా ప్రత్యేక చొరవ తీసుకుని పనులను ప్రారంభించి చేయిస్తునందుకు బస్తీ నాయకులు,బస్తీ



వాసులు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సన్మానించడం జరుగింది.ప్రజలందరు శాంతియుత వాతావరణం బోనాల పండుగ ఉత్సవాలు ఆనందంగా జరుపుకోవాలని కార్పొరేటర్ ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి,నరసింహారెడ్డి, రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,రాజ్ కుమార్,అవినాశ్, మల్లికార్జున్, నరసింహమూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ రాహుల్, సూపర్వైజర్ వినయ్, ఎస్ఎఫ్ఐ జాషువా, జిహెచ్ఎంసి సిబ్బంది, బస్తీ వాసూలు తదితరులు పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధ వీరుల స్ఫూర్తితో ప్రపంచశాంతి కోసం పోరాడాలి:కేవీఎల్..

ప్రజావినికిడి,(ఎల్బీనగర్):
కార్గిల్ యుద్ధ వీరుల స్ఫూర్తితో ప్రపంచశాంతి గురించి ప్రతి పౌరుడు పోరాడాలని అఖిలభారత శాంతి సంఘీభావ సంఘం(ఏఐపీఎస్ఓ) తెలంగాణ రాష్ట్ర సమన్వయ ప్రధాన కార్యదర్శి కే.వీ.ఎల్ పిలుపునిచ్చారు.సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షులు తిప్పర్తి మహేష్ అధ్యక్షతన శుక్రవారం సరూర్ నగర్ సాగరిక స్కూల్ లో కార్గిల్ 'విజయ్ దివస్' ను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేవీఎల్ హాజరై మాట్లాడుతూ యుద్ధం వద్దు శాంతి కావాలని, ప్రపంచ శాంతి కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని, ప్రపంచంలో యుద్ధాల వల్ల తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు. ప్రపంచంలో యుద్ధాల వల్ల దేశాలు అభివృద్ధికి దూరంగా




కార్గిల్ దివాస్ సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సమన్వయ కర్త: కేవీఎల్..

నెట్టబడుతాయని, మన భారతదేశంలో విద్యార్థులకు వ్యతిరేకంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా రాజ్యాంగ స్ఫూర్తితో పోరాడుతూ, దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందన్నారు. దేశంలో శాంతి ఉద్యమాన్ని బలోపేతంకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పాకిస్తాన్ చెరుబాటుదారులను భారత సైన్యం అడ్డుకొని విరోచితంగా పోరాడి తరిమికొట్టారని ఆయన గుర్తు చేశారు. అనంతరం కార్గిల్ లో మృతి చెందిన వీర జవాన్లకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్ష వర్గ సభ్యులు రఘుపాల్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాచం సత్యనారాయణ, కార్యదర్శి పల్లె వినయ్ కుమార్,అనూష, జిల్లా ప్రధాన కార్యదర్శి ఫొలగాని రవి కిషోర్, నాగేశ్వరప్ప,బిక్షపతి, సమన్వయ ప్రధాన కార్యదర్శి చిత్రం సైదులు,నాయకులు పల్లె వెంకన్న,జీనిగుంట్ల లింగయ్య,గట్టిగుండ్ల నరసింహ,శీనయ్య, పల్లె దీప,ఉషారాణి, శ్రీధర్,రమేష్,పరమేష్, కవిత,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా దేశ రక్షణలో విద్యార్థుల పాత్ర అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.

# మున్సిపల్ కార్పొరేషన్ఏ.వీ రంగనాథ్ తో కలిసిన కార్పొరేటర్ లు

## పలు సమస్యలపై వివరణ..

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

జిహెచ్ఎంసి పరిధిలోనీ చెరువు కబ్జాలు,పార్క్ ఆక్రమణలు మరియు ఎలాంటి నిబంధనలను పాటించకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ అలాగే బిజెపి జిహెచ్ఎంసి కార్పొరేటర్లు శుక్రవారం రోజు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఇవిడి ఎం విభాగం కమిషనర్, ఏ.వి.రంగనాథ్ తో మూసి ప్రాంతం లోన ఉన్న ఇండ్ల ప్రజలు బఫర్ జోన్ లో ఉన్న ఇండ్లు పోతాయి అని అధికారులు బయపెడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వారు వెంటనే స్పందించి ఇప్పటిలో ఇవన్నీ ఏమి చేయడం లేదని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని చెప్పారు.పలు అంశాలపై వివరించడంతో ఏ.వీ రంగనాథ్ సానుకూలంగా స్పందిస్తూ,అక్రమ నిర్మాణాలు కబ్జాలపై తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# 'సెకిటో 'రైతులకు మేలు చేకూరుస్తుంది..




ప్రజావినికిడి, (రాజేంద్రనగర్):జూలై 27,

వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులను సాధించడానికి రామోజీ ఫిలింసిటీ లో అంతర్జాతీయ నాణ్యత ప్రమాణాలతో నూతన విశిష్ట, సస్యరక్షణ ఉత్పాదన 'సెకిటో ' పురుగుల మందును మార్కెట్లోకి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఈఓ ఆశిష్ దోబాల్,ఇండియా మార్కెటింగ్ అధికారి ప్రతాప్ రాంకప్,సౌత్ ఈస్ట్ బిజినెస్ అధికారి జగదీష్,ఫీల్డ్ మార్కెట్ అధికారి సంగమేశ్వర్, బిజినెస్ అధికారి బ్రహ్మారెడ్డి,శేఖర్ అప్ప, రాజశేఖర్,దక్షిణ ప్రాంతాల నుండి కంపెనీ ప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. యుపిఎస్ సాస్ లిమిటెడ్ గ్రూప్ సిఇఓ ఆశిష్ దోబాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ఇంధన వినియోగంలో జాతీయ అంతర్జాతీయ అవార్డులను సాధించుకున్న సంస్థగా గుర్తుంపు పొందినది అని ప్రపంచవ్యాప్తంగా ఆహార పరిరక్షణకు కావలసిన మందులను తయారు చేసి రైతులకు వారి అవసరాలకు అందించడమే తమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. పదివేలకు పైగా డిస్ట్రిబ్యూటర్లను డీలర్లను కలిగిన భారతీయ బహుళ సంస్థగా అభివృద్ధి చెంది రైతులకు సేవలు అందిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. సెకిటో గురించి ఆయన వివరిస్తూ ఇది క్రొత్త రసాయన శాస్త్రాన్ని ఉపయోగించి పెరిగే కూరగాయలతో కాయ తోలుచు పులుగూ మరియు రసం పీల్చు పురుగులను నియంత్రిస్తుందని తెలియజేశారు సౌత్ ఈస్ట్ బిజినెస్ అధికారి జగదీష్ మాట్లాడుతూ, ఫీల్డ్ ట్రాయాల్స్ లో ఫలితాలు కూడా మార్కెట్లో ఉన్న ఇతర రసాయనాల కంటే మెరుగైనవిగా మావి అందిస్తున్నామని అన్నారు అంతే కాకుండా సకిటో పంటకు రక్షణ నిస్తూ కీటకాలపై ప్రభావవంతంగా పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్లు డీలర్లు కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



అనంతగిరి జూలై 27,ప్రజావినికిడి:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కోదాడ శాసనసభ్యులు పద్మావతి రెడ్డి, ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం పాలవరం ఆవాస గ్రామం రంగయ్య గూడెం గ్రామానికి చెందిన షేక్ గౌషాబి, షేక్ హుస్సేన్ బి, కి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం కోదాడలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ 38 వేల రూపాయలు 18 వేల రూపాయలు రెండు చెక్కులను పంపిణీ చేయటం జరిగిందని చెప్పారు. మండల ప్రజలు ఇటువంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మట్టపల్లి రామకోటయ్య, సయ్యద్ సిరాజు, షేక్ ఖాసింజి, తదితరులు పాల్గొన్నారు.

# మాది రైతు ప్రభుత్వం

## :మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..



ప్రజావినికిడి,(నల్గొండ):

రైతన్నల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.

శుక్రవారం అయన నల్గొండ జిల్లా,నల్గొండ మండలం,దొనకల్ గ్రామంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం బోరు బావుల పై ఆధారపడిన ప్రాంతమని, బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపుకున్నట్లయితే ఈ కష్టాలు తీరుతాయని అన్నారు.విద్యుత్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల జిల్లాలో ఏడు 33 / 11 కేవీ సబ్ స్టేషన్లను మంజూరు చేయడం జరిగిందని, వారంలో రేగట్ట 3/11 కేవి సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రివెల్లడించారు.

బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ ప్రాజెక్టు ద్వారా దొనకల్ చెరువును సైతం నింపుతామని తెలిపారు. కాలువలను సంబంధించిన సర్వే చేయడం జరుగుతున్నదని, 25 కోట్ల రూపాయల నిధులు సైతం విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు.

ఎస్ఎల్ బీసీ సొరంగం పనుల పూర్తికి 2200 కోట్లు కేటాయించడం జరిగిందని, తాను ఎల్లప్పుడూ రైతులు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తామని, తెలంగాణ రాష్ట్రం కోసం ముందుగా రాజీనామా చేసింది తానేనని తెలిపారు. బడ్జెట్లో వ్యవసాయానికి 72,000 కోట్ల రూపాయలు కేటాయించామని, ప్రాజెక్టుల కోసం 22 వేల కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. రెండు మూడు సంవత్సరాలలో పెండింగ్లో ఉన్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తిచేస్తామని ఆయన తెలిపారు.దొనకల్ లో లూజ్ వైర్ల సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా 5 ఎం వి ఏ పవర్ ట్రాన్స్ఫార్లు రెండు మంజూరు చేయాలని పక్కనే ఉన్న సీఎండీ బిక్షపతితో ఆయన కోరారు. రైతులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని అన్నారు.యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, క్యాబినెట్లో 100 కోట్ల రూపాయలు పెట్టడం జరిగిందని, యువత వృధాగా ఉండకుండా ఏదో ఒక పని నేర్చుకోవాలని కోరారు. హైదరాబాద్-విజయవాడ 6 లైన్ల రహదారి పనులకు 2000 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తో మాట్లాడి.ఆర్ ఆర్ ఆర్ ప్రాజెక్టుకు 15000 కోట్లు కేటాయించామని చెప్పారు.జిల్లాలో రైతుల ధరణి సమస్యలను పదివేల దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిష్కరించాలని తెలిపారు.జిల్లాలో అవసరమైన ప్రాంతాలలో రహదారులను అభివృద్ధి చేస్తున్నామని,ఆర్ అండ్ బి రోడ్లతో పాటు, పంచాయతీరాజ్ రోడ్లు, సిసి రోడ్లను చేపట్టడం జరిగిందని వెల్లడించారు.

రాష్ట్ర ట్రాన్స్కోర్ట్ సిజిఎం బిక్షపతి మాట్లాడుతూ దొనకల్ ప్రాంతానికి అడిగిన వెంటనే సబ్టేషన్ మంజూరు చేయడం జరిగిందని, అంతేకాక రాష్ట్ర రోడ్లు, భవనాలు శాఖ మంత్రి కోరిక మేరకు మరో ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశామని, రెండు మూడు నెలల్లో దొనకల్ 33/11 కె వి సబ్ స్టేషన్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులు బాగుంటేనే అందరూ బాగుపడతారని, దీంతోపాటు,విద్య, వైద్య సేవలు పేద ప్రజలకు అందించాలని, అలాగే నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు దొనకల్లు సబ్ స్టేషన్ ద్వారా వీలవుతుందని, రెండు,మూడు నెలల్లో ఈ సబ్ స్టేషన్ పనులను పూర్తి చేస్తామని విద్యుత్ అధికారులు తెలపడం సంతోషకరమైన అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్కో ఎస్ ఈ చంద్రమోహన్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి,ఎలక్ట్రిసిటీ డి ఈ,మాజీ జడ్పిటిసి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


# కార్గిల్ అమరవీరులకు రాష్ట్రపతి, ప్రధాని నివాళి



న్యూఢిల్లీ జూలై 27,ప్రజావినికిడి:

భారత భూభాగాన్ని ఆక్రమించాలని ప్రయత్నించిన పాకిస్థాన్ సేనలను తరిమికొట్టిన భారత సైన్యం వీర పరాక్రమానికి ప్రతీక కార్గిల్ యుద్ధం.. ఆ విజయగాథకు నేటితో సరిగ్గా పాతికేళ్లు. ఈ నేపథ్యంలో నాటి యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమరవీరులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోడీ నివాళులర్పించారు.కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా రాష్ట్రపతి ఎక్స్ వేదికగా అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. "మన సాయుధ దళాల ధైర్యం, పరాక్రమానికి ప్రతీక విజయగాథ. 1999 నాటి కార్గిల్ యుద్ధంలో మాతృభూమి కోసం ప్రాణాలు అర్పించిన ప్రతి జవాన్‌కు నివాళులర్పిస్తున్నా. వారి త్యాగం, శౌర్యం నుంచి దేశ ప్రజలంతా స్ఫూర్తి పొందుతారు. జై హింద్. జై భారత్" అని రాష్ట్రపతి రాసుకొచ్చారు.కార్గిల్‌లోని ద్రాస్‌లో గల యుద్ధవీరుల స్మారకాన్ని ప్రధాని మోదీ నేటి ఉదయం సందర్శించారు. యుద్ధంలో ప్రాణాలర్పించిన వీర సైనికులకు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అమర జవాన్ల సతీమణులు, కుటుంబసభ్యులతో ప్రధాని కొద్దిసేపు ముచ్చటించారు.

# బిరబిరా పరుగులెడుతున్న కృష్ణమ్మ..



ప్రజావినికిడి,(హైదరాబాద్):

: గత పది రోజులుగా కర్ణాటక పశ్చిమ కనుమల్లో విస్తారంగా వర్షాలు కృష్ణ ఉప్పనదులైన మలప్రభ, ఘటప్రభ, తుంగభద్ర, వంటి ఉపనదులు పొంగి ప్రవహించడంతో కృష్ణా నదికి భారీగా వరద ప్రవాహం పోటెత్తుతుంది. గురువారం సాయంత్రం అందిన సమాచారం మేరకు శ్రీశైలం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుకుంటుంది. ముఖ్యంగా తెలంగాణలోని జూరాల ప్రాజెక్టు నుంచి 2.54 లక్షల క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.

దీంతో కృష్ణమ్మ పరవళ్లుతొక్కుతూ శ్రీశైల మల్లన్న చెంతకు చేరుతుంది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు గాను, వరద ప్రవాహంతో 855.20 అడుగులకు చేరుకుంది. శ్రీశైలంలో పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థం 215 టిఎంసిల గాను ప్రస్తుతం 92,4860 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయి.

ప్రస్తుతం.. ప్రాజెక్టుకు 2,54,700 క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుతుంది. ఇందులో జూరాల నుంచే 2.51,697 క్యూసెక్కులు చేరుతుండగా, ఇక సుంకేసుల నుంచి 2095 క్యూసెక్కులు శ్రీశైలం చేరుకుంటుంది. కర్ణాటక ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు నమోదు కావడంతో ఆలమట్టి తో పాటు నారాయణపూర్ ప్రాజెక్టులు పొంగిపొర్లుతున్నాయి.

దీంతో ఆయా డ్యాముల 'గేట్లను తెరిచి లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. ఇక జూరాల వద్ద విడుదలైన నీరు శ్రీశైల జలాశయంకు చేరుకోవాలంటే కనీసం 36 గంటలు నుంచి 40 గంటల వరకు సమయం పడుతుందని డ్యాం ఎస్ఇ శ్రీరామమూర్తి తెలిపారు. రాత్రికి శ్రీశైలం డ్యామ్ కు ఇన్ ఫ్లో మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. మొత్తంగా పశ్చిమ కనుమల్లో కురిసిన వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ మల్లన్న చెంతకు చేరుతుంది.కర్ణాటక ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాల మూలంగా తుంగభద్ర కు జల కళ ఉట్టిపడుతుంది. తుంగభద్ర పూర్తిస్థాయి నీటి మట్టం 1633 అడుగులకు గాను, ప్రస్తుతం 1632:20 అడుగులుగా ఉంది. ఇక జలాశయానికి ఇన్ ఫ్లో 81030 క్యూసెక్కుల ప్రవాహం వచ్చి చేరుతుంది. దీంతో జలాశయంలో 105 టీఎంసీల నిల్వలకు.

ప్రస్తుతం 102,576 టీఎంసీల నీరు విల్వ ఉండడం విశేషం. ఇదే క్రమంలో తుంగభద్ర జలాశయం నుంచి 71262 క్యూసెక్కుల నీరు 20. గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతుంది. వీటితోపాటు తుంగభద్ర కింద, కాలువలకు 4995 విడుదలవుతుంది. ఇదే సమయంలో కర్నూలు జిల్లాలో సుంకేసుల బ్యారేజీ వరద నీరు వచ్చి చేరుతుంది, ప్రస్తుతం సుంకేసులు బ్యాలేజీ లో 1:20 టీఎంపీలకు గాను 0.80 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రస్తుతం తుంగభద్ర జలాశయం నుంచి గత మూడురోజులుగా నీటిని విడుదల చేయగా, సుమారు 3వేల క్యూసెక్కుల నీరు గురువారం మధ్యాహ్నం. సుంకేసులకు చేరుకుంది. వచ్చిన నీటిని వచ్చినట్లుగా సుంకేసుల బ్యారేజ్ నుంచి దిగువ నదిలోకి విడుదలవుతుంది. డ్యాం నుంచి విడుదలయ్యే నీరు రెండు,మూడు రోజులకు సుంకేసుల కు చేరే అవకాశం ఉంది. దీంతో తుంగభద్ర తీరం కింద రెడ్ అలర్డును ప్రకటించారు, ప్రజలు ఎవరూ నదిలోకి వెళ్లకుండా రెవెన్యూ అధికారులు చాటింపులు వేయించడం విశేషం

# దేశంలోని వివిధ కోర్టులలో 5 కోట్లకు పైగా పెండింగ్ కేసులు



న్యూఢిల్లీ: జూలై 27,ప్రజావినికిడి:: దేశవ్యాప్తంగా వివిధ కోర్టులలో 5 కోట్లకు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, అత్యధికంగా ఉత్తర్ ప్రదేశ్‌లోని అనుబంధ కోర్టులలో 1.18 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని శుక్రవారం లోక్‌సభకు ప్రభుత్వం తెలిపింది. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ ప్రశ్నోత్తరాల సమయంలో లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ సుప్రీంకోర్టులో 84,045 కేసులు పెండింగ్‌లో ఉండగా వివిధ హైకోర్టులలో 60,11,678 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు.

పెండింగ్ కేసులు అత్యధికంగా జిల్లా, అనుబంధ కోర్టులలోనే ఉన్నాయని, మొత్తం 4,53,51, 913 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి తెలిపారు. కేసులు పెండింగ్‌లో ఉడడానికి అనేక కారణాలు ఉన్నాయని, మౌలిక సౌకర్యాల లేమి, అనుబంధ కోర్టు సిబ్బంది కొరత, సాక్ష్యాధారాలలో సంక్లిష్టత, బార్, దర్యాప్తు సంస్థలు, సాక్షులు, కక్షిదారుల సహకారం లేకపోవడం వంటివి కారణాలలో కొన్నని ఆయన చెప్పారు. నిబంధనలు, విధానాలు సక్రమంగా పాటించకపోవడం కూడా పెండింగ్ కేసుల కారణమని ఆయన తెఇపారు. కేసుల పరిష్కారానికి కోర్టులకు నిర్దిష్ట కాల వ్యవధి లేకపోవడం, వాయిదాలు తరచు వేయడం, కేసుల విచారణపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వంటివి కూడా కారణాలని ఆయన తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# షూటింగ్ ఇబ్బందిపడిన హీరోయిన్

కోలీవుడ్ హీరో విక్రమ్ హీరోగా నటించిన చిత్రం తంగలాన్. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ కార్మికుల జీవితాల ఆధారంగా డైరెక్టర్ పా.రంజిత్ ఈ ను తెరకెక్కించారు.ఇందులో మాళవిక మోహనన్, పార్వతి తిరువోతు హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆగస్ట్ 15న ఈ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్ వేగవంతం చేసింది చిత్రయూనిట్. ఆగస్ట్ 15న ఈ ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ క్రమంలోనే ప్రమోషన్స్ వేగవంతం చేసింది చిత్రయూనిట్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హీరోయిన్ మాళవిక మోహనన్ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తంగలాన్ నా జీవితంలో మర్చిపోలేని అని.. ఈ చిత్రంలో చాలా విషయాలను నేర్చుకున్నట్లు తెలిపారు. తాను మేకప్ వేసుకోవడానికే దాదాపు నాలుగు గంటల సమయం పట్టిందని.. ఎక్కువగా ఎండలోనే షూటింగ్ చేశామని అన్నారు. దీంతో తనకు శరీరంపై దద్దుర్లు కూడా వచ్చిన సందర్భాలు ఉన్నాయని.. రోజూ సెట్స్ లో డెర్మటాలజిస్ట్, కళ్ల డాక్టర్ ఇలా మొత్తం ఐదుగురు డాక్టర్లు ఉండేవారని.. కోసం చాలా కష్టపడ్డాడు చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరికి నచ్చుతుందని ఆశిస్తున్నామని అన్నారు. మాళవిక మోహనన్ తమిళంలో పలు చిత్రాల్లో నటించి మెప్పించింది. అలాగే ప్రస్తుతం యంగ్ రెబల్ స్టా ప్రభాస్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ మారుతి తెరకెక్కిస్తున్న రాజాసాబ్ చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే.



# సీక్వెల్స్ రకుల్‌కు కలిసి రావడం లేదా?

టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది రకుల్. ఆతర్వాత వరుసగా తెలుగులో ఆఫర్స్ అందుకుంది. టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా ఎదిగింది ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ తో మంచి గుర్తింపు తెచ్చుకుంది రకుల్. ఆతర్వాత వరుసగా తెలుగులో ఆఫర్స్ అందుకుంది.తెలుగులో బ్యాక్ టు బ్యాక్ లు చేస్తూ.. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది రకుల్ ప్రీత్ సింగ్. ఈ అమ్మడి తెలుగులో దాదాపు అందరు స్టార్ హీరోలు, యంగ్ హీరోల సరసన లు చేసి అలరించింది తెలుగుతో పాటే తమిళ్ లోనూ అవకాశాలు అందుకుంది. అక్కడ కూడా స్టార్ హీరోలతో జతకట్టింది ఈ వయ్యారి భామ. . తెలుగులో కొండపోలం తర్వాత మరో లో నటించలేదు. రీసెంట్ గా భారతీయుడు 2 లో మెరిసింది. రకుల్ ప్రీత్ సింగ్ హిందీ యువ నిర్మాత, నటుడు జాకీ భగ్నానీని పెళ్లి చేసుకుంది. వీరి పెళ్లి ఫిబ్రవరి 21న గోవాలో ఓ ఫైవ్ స్టార్ హెూటల్‌లో భారీగా జరిగింది. పెళ్లి తర్వాత ల స్పీడ్ తగ్గించింది ఈ బ్యూటీ. ఇదిలా ఉంటే తాజాగా సోషల్ మీడియాలో ఓ వార్త వైరల్ అవుతుంది. రకుల్ కు సీక్వెల్స్ కలిసి రావడం లేదు అని అంటున్నారు. రవితేజ నటించిన కిక్ 2, నాగార్జున నటించిన మన్మధుడు 2, రీసెంట్ గా భారతీయుడు 2 ఈ మూడుల్లో రకుల్ హీరోయిన్ గా చేసింది. మూడు లు ప్రేక్షకులను నిరాశపరిచాయి.





# అందుకే భయపడ్డాను

పాన్ ఇండియా ఫిల్మ్ ఇండస్ట్రీలో అత్యంత బిజీగా ఉన్న హీరోయిన్ రష్మిక. తెలుగు తమిళం, హిందీ ఇలా అన్ని భాషల్లోనూ వరుస ఆఫర్స్ అందుకుంటూ అగ్రకథానాయికగా దూసుకుపోతుంది. వరుస షూటింగ్స్, యాడ్స్ అంటూ క్షణం తీరిక లేకుండా గడిపేస్తున్న రష్మిక.. టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండను చూసి భయపడిందట. అందుకు గల కారణాన్ని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టింది. తెలుగు సినీ ప్రియులకు ఇష్టమైన జోడీలలో రష్మిక, విజయ్ ముందుంటారు. వీరిద్దరి ఆన్ స్క్రీన్ కెమిస్ట్రీని ప్రేక్షకులు ఎంతగానో ఇష్టపడుతుంటారు.వీరిద్దరి కాంబోలో గీత గోవిందం డియర్ కామ్రేడ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు వచ్చాయి. 2018లో డైరెక్టర్ పరశురామ్ తెరకెక్కించిన గీత గోవిందం భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా మంచి వసూళ్లు రాబట్టింది. అటు రష్మికకు తెలుగులో మంచి ఫాలోయింగ్ తీసుకువచ్చిన ఇదే.

# విజయ్‌తో బుట్టబొమ్మ బ్యూటీ

విజయ్ దేవరకొండ నటిస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ కాప్ డ్రామా ప్రాజెక్ట్ వీడీ 12 జెర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో రవితేజ నటిస్తోన్న మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుందని తెలిసిందే. తాజాగా మరో భామ ఈ సినిమాలో నటించే అవకాశం కొట్టేసిందన్న వార్త నెట్టింట హల్ చల్ చేస్తోంది. రావణాసుర, బుట్టబొమ్మ, ఇంటింటి రామాయణం సినిమాల్లో మెరిసిన టీవీ సీరియల్ నటి నవ్యస్వామి కీలక పాత్రలో నటిస్తున్నట్టు ఓ వార్త ఫిలిం నగర్ సర్కిల్‌లో చక్కర్లు కొడుతోంది. ఇంతకీ ఈ భామను ఎలా చూపించబోతుడన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది. మరి దీనిపై మేకర్స్ ఏదైనా అధికారిక ప్రకటన జారీ చేస్తారేమో చూడాలి. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్-శ్రీకర స్టూడియోస్ బ్యానర్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. త్వరలోనే వీడీ 12 ఫస్ట్ లుక్ లాంచ్ చేయనున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ టాక్. విజయ్ దేవరకొండ అండ్ టీంపై ప్రస్తుతం శ్రీలంకలో వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్టు ఇప్పటికే ఓ వార్త తెరపైకి వచ్చింది. ఈ సినిమా 2025లో థియేటర్లలో సందడి చేయనుంది. వీడీ 12 చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. పాపులర్ మలయాళ టెక్నీషియన్ గిరీష్ గంగాధరన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నాడు. విజయ్ దేవర కొండ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. దీంతోపాటు టాక్సీవాలా ఫేం రాహుల్ సంకీర్త్యన్ దర్శకత్వంలో వీడీ 14 చేస్తుండగా.. మరోవైపు రాజావారు రాణిగారు ఫేం రవికిరణ్ కోలా డైరెక్షన్‌లో కూడా ఓ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడు.





# ఆ హీరోకు జోడీగా మమిత

ప్రేమలు తో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది అందాల భామ మమిత బైజు. డైరెక్టర్ గిరీష్ ఏడీ దర్శకత్వం వహించిన ఈ భారీ విజయాన్ని అందుకుంది. కేరళతోపాటు తమిళనాడులోనూ మంచి రెస్పాన్స్ అందుకుంది. ప్రేమలు తో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది అందాల భామ మమిత బైజు. డైరెక్టర్ గిరీష్ ఏడీ దర్శకత్వం వహించిన ఈ భారీ విజయాన్ని అందుకుంది. కేరళతోపాటు తమిళనాడులోనూ మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో ఈ చిత్రాన్ని తెలుగులోనూ రిలీజ్ చేసింది చిత్రయూనిట్ తెలుగులోనూ మంచి విజయాన్ని అందుకుంది. ముఖ్యంగా ఈ లో హీరోయిన్ గా చేసిన మమిత కుర్రాళ్లకు బాగా కనెక్ట్ అయ్యింది. ఈ అమ్మడి అందానికి ఫిదా అయ్యారు. మమిత బైజుకు ఒక్కసారిగా ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఒక్క తో సౌత్ కుర్రవాళ్ల క్రష్ గా మారిపోయింది. ఎక్కడ చూసిన మమిత ఫోటోస్, వీడియోస్ నెట్టింట వైరలయ్యాయి. చేసింది ఒక్క నే అయినా అబ్బాయిల కలల రాకుమారిగా మారిపోయింది. ప్రేమలు తర్వాత ఈ అమ్మడు ఏ లో నటిస్తుందా అని ప్రేక్షకులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. మమిత తెలుగు చేయాలనీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఆ కోరిక ఇప్పుడు నెరవేరబోతోందని తెలుస్తోంది. టాలీవుడ్లోకి మమిత ఎంట్రీ ఇవ్వనుందట. మైత్రీ మూవీ మేకర్స్ ఈ అమ్మడిని తెలుగుకు తీసుకురానుందట.. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ తో మైత్రి మేకర్స్ ఓ చేస్తున్నారు. ఈ లో మమిత హీరోయిన్ గా చేస్తుందని టాక్.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613